ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మైనార్టీ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 18: మద్దూరులో ఈనెల 20, 21తేదీల్లో జరిగే ఉర్సుకు హాజరు కావాలని కోరుతూ మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ షకీల్, ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్ ఆధ్వర్యంలో శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, మైనార్టీ నాయకులు షరీప్‌హసన్, ఎండీ సిద్దిఖీ, ఫయాజుద్దీన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, నాయకులు కంఠారెడ్డి మధుసూదన్‌రెడ్డి, బోయిని మనోహర్, పిడిశెట్టి గౌరీశా పాల్గొన్నారు.

పంచముఖ చౌరస్తాగా నామకరణం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, జనవరి 18: పట్టణంలోని 18వ వార్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఐదుదారులు ఒకే చోట కలిసే కూడలికి పంచముఖ చౌరస్తాగా నామకరణం చేసి శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ప్రారంభించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ నర్సయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్ వోసీ అందజేత

బాధితుడికి ఎల్‌వోసీ అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్కూక్,జనవరి18: మండలంలోని పాములపర్తికి చెందిన మన్నె వెంకటయ్య కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ తాళ్ల పాండుగౌడ్.. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో శనివారం బాధితుడి ఇంటికి వెళ్లి నిమ్స్ దవాఖానలో చికిత్సకోసం రూ. 2.25000 ఎల్‌వోసీ అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, కిష్టాగౌడ్, నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దుర్గాప్రసాద్‌గౌడ్, బోయిని మల్లేశం, తాడెం గణేశ్, తాడెం బాలు, వెంటకేశం, పోషయ్య, రఘుపతి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని కలిసిన యువజన నాయకులు



రాకేశ్‌రెడ్డికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

చేర్యాల, జనవరి 18 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి శనివారం కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శనం కోసం వచ్చిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయన్ను కలిసి మల్లన్న చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ చేర్యాల యూత్, సోషల్ మీడియా అధ్యక్షులు రాజేశ్ గౌడ్, బంగారిగళ్ల కిరణ్, మండల యూత్ నాయకులు మహేందర్‌రెడ్డి, సాగర్, ఆంజనేయులు, మహేశ్, రోహిత్ పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం మానుకోవాలి

మాట్లాడుతున్న సిద్దిపేట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

చిన్నకోడూరు, జనవరి 18: ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సిద్దిపేట ఆత్మకమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముక్కిస సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం గ్రామస్తులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మేడిపల్లి గ్రామంలో 1962లో భూకమతాల ఏకీకరణలో భాగంగా పట్టా భూములకు బదులుగా ప్రభుత్వ భూములు ఇచ్చామన్నారు. ఆనాడు 10.03 గుంటల పట్టా భూమిని ప్రభుత్వం తీసుకుని ఎస్సీ కాలనీకి, వారికి మామిడి చెట్ల పెంపకానికి అందజేసిందన్నారు. 1963లో తనకు వేరే చోట 7.39 గుంటల ప్రభుత్వ భూమి అందజేసిందన్నారు. పట్టాలు ఇవ్వడంతో అప్పటి నుంచి కబ్జాలో ఉన్నామన్నారు. ధరణి వచ్చిన తర్వాత ఆభూమి ప్రభుత్వ భూమిగా వచ్చిందని, తిరిగి కలెక్టర్, కమిషనర్‌కు ఎన్‌వోసీ కోసం ఫిర్యాదు చేయగా తన పేరు వచ్చిందన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేందుకు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సిద్దిపేట టౌన్,జనవరి 18 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం కోరారు. కార్మికుల సమస్యల సాధన కోసం ఈ నెల 31న హైదరాబాద్ కార్మికభవన్‌లో మహా సమావేశాన్ని తలపెట్టిన నేపథ్యంలో శనివారం సిద్దిపేటలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్య లో కార్మికులు తరలిరావాలన్నారు. సమావేశంలో సంఘం నేతలు పరశురాములు, రామస్వామి, అంజయ్య, కృష్ణ, రామన్న,ప్రశాంత్ పాల్గొన్నారు.

సాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తాం

మంత్రి కొండా సురేఖ

మల్లన్నసాగర్ ప్రధాన కాల్వకు నీటిని విడుదల సందర్భంగా స్విచ్ ఆన్ చేస్తున్న మంత్రి సురేఖ,ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

తొగుట,జనవరి 18: సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామని రాష్ట్ర అటవీ దేవాదాయశాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. మండలంలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాల్వకు శనివారం సాయంత్రం ఆమె నీటిని విడుదల చేశారు. యాసంగి పంటలు ఎండిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహాసముద్రంగండి పరిశీలన

హుస్నాబాద్‌రూరల్, జనవరి 18: మండలంలోని మహాసముద్రం గండి ప్రాంతాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పరిశీలించారు. టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. గండి వద్ద ఉన్న కొండల్లో ట్రెక్కింగ్, కేబుల్ బ్రిడ్జి తదితర నిర్మాణాలు చేపట్టి ఈ ప్రాంతాన్ని టూరిజం రంగంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు.

లెఫ్ట్ కెనాల్ నీటి విడుదల

చిన్నకోడూరు, జనవరి 18: రైతుల పంటలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ నర్సయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ పాల్గొన్నారు.

‘మల్లన్న’ క్షేత్రమా.. కాంగ్రెస్ ఆఫీసా..

- రాజగోపురం కనిపించకుండా ఫ్లెక్సీలు
- తొలిగించాలని బీఆర్ఎస్ నాయకుల నిరసన

ఫ్లెక్సీల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జనవరి 18: కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రంలో రాజగోపురం కనిపించకుండా పలువురు నాయకులు భక్తుల పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్నం వారం సందర్భంగా జాతరలో భక్తుల కల్పించిన వసతులను పర్యవేక్షించేందుకు బీఆర్ఎస్ నాయకులు శనివారం క్షేత్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ సభ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన విధంగా మల్లన్న పట్నం వారం సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, కనీసం రాజగోపురం, ఆలయం ముందు భాగం కనిపించడం లేదని వెంటనే వాటిని తొలిగించాలన్నారు. కల్యాణం సందర్భంగా జరిగిన పొరపాట్లను అధికారులు దృష్టికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీసుకుపోయారని, పట్నంవారం సందర్భంగా అదే పొరపాట్లను స్థానిక అధికారులు చేస్తున్నారని వెంటనే తమ పనితీరు మార్చుకోవాలని హితవుపలికారు. స్వామివారి క్షేత్రంలో టాయిలెట్స్, తాగునీరు తదితర వసతులు సక్రమంగా లేవన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, నాయకులు తలారి కిషన్, ముత్యం నర్సింహులుగౌడ్, సార్ల కిష్టయ్య, పచ్చిమడ్ల స్వామిగౌడ్, చదర పల్లి నర్సింగరావు, బూరుగు స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ముత్యంరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

రాయపోల్, జనవరి 18: రాయపోల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు సత్తుగారి ముత్యంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ రాయపోల్‌కు చేరుకొని ముత్యంరెడ్డి పార్థివదేహానికి పులమాల వేసి నివాళులర్పించారు. ప్రజాయిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మామిడి మోహన్‌రెడ్డి ముత్యంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మల్లన్నను దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జనవరి 18: కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్ హోదాలో తాను మొదటిసారి కొమురవెల్లి మల్లన్నను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సిలివేరు సిద్దప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మహేశ్, పుట్ట కనకరాజు, బండి రమేశ్, విరాట్‌బాబు తదితరులు ఉన్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రకళ

గజ్వేల్, జనవరి 18: కొండపోచమ్మ జాతర ప్రారంభం కానున్న దృష్ట్యా దేవాలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో చంద్రకళ సూచించారు. శనివారం కార్యాలయంలో జగదేవ్‌పూర్ మండలానికి సంబంధించి ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. దేవాలయం వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని, తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లోనే పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వినయ్‌కుమార్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో యాదగిరి, డీఎల్‌పీవో లత, ఈవో రవికుమార్ పాల్గొన్నారు.

బ్యాంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

గజ్వేల్, జనవరి 18: బ్యాంకుల వద్ద సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అందుకు బ్యాంకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఏసీపీ పురుషోత్తంరెడ్డి సూచించారు. శనివారం ఏసీపీ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఆయా బ్యాంకుల మేనేజర్లతో బ్యాంకుల్లో అంతర్గత భద్రత, ఏటీఎంలో భద్రత, సీసీ కెమెరా పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి బ్యాంకు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని వాటి పనితీరును పర్యవేక్షించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే డబల్ 100కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు సైదా, లతీష్, ఎస్సైలు రవికాంత్ రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోపాల్‌రెడ్డి కుటుంబానికి ‘చాడ’ పరామర్శ

గోపాల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, జనవరి 18: సీనియర్ జర్నలిస్టు, విద్యావేత్త చిట్టి గోపాల్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకటరెడ్డి శనివారం పరామర్శించారు. హుస్నాబాద్‌లోని గోపాల్‌రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చాడ వెంట సీపీఐ నాయకులు వెంకటస్వామి, మల్లేశ్, జాగిరి సత్యనారాయణ, సంజీవరెడ్డి ఉన్నారు.

తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

గజ్వేల్, జనవరి 18: తప్పిపోయిన బాలికను పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా పట్టుకొని రెండు గంటల్లో తల్లిదండ్రులకు అప్పగించారు. పట్టణంలోని ఐవోసీ కార్యాలయం వెనుకాల నివాసం ఉంటున్న బుడిగెజంగం సామాజిక వర్గానికి చెందిన మోతే మైసమ్మవ్ మూడేండ్ల కుమార్తె పున్నమ్మ శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో తప్పిపోయింది దని తండ్రి యాదగిరి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే సీఐ సైదా తన సిబ్బంది వెంకటేశ్, నరేందర్, కృష్ణ, రాజు గ్రూపులుగా ఏర్పడి ఐవోసీ కార్యాలయం చుట్టు పక్కల ఉన్న సీసీ కెమెరాల ద్వారా బాలికను వెతికి పట్టుకొని అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో తల్లిదండ్రులకు అప్పగించారు.

కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

చిన్నకోడూర్, జనవరి 18: తెలంగాణ సస్యశ్యామలంగా మారి రైతులు రెండు పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్నారంటే అది కేవలం కేసీఆర్, హరీశ్‌రావు దృఢ సంకల్పంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమే నని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య అన్నారు. శనివారం రంగనాయకసాగర్ నుంచి వ్యవసాయానికి నీళ్లు వదిలిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్, హరీశ్‌రావు కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కరువు లేకుండా ఉండాలనే ప్రాజెక్టు నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన గొప్ప నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు అని కొనియాడారు. తెలంగాణ ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడకుండా హామీలను తుంగలో తొక్కి సర్వేలపేరుతో కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. ప్రపంచంలోనే ఎవరూ ఊహించని విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించారన్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వేణు, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాజు, ఆనంద్, రాజశేఖర్‌రెడ్డి, మహేశ్, శంకర్, రామచంద్రం, అనిల్, చెట్టి పెల్లి భాను, ఆనందం,లింగం, అయ్యా రాజయ్య, కోరమేన రవి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సిద్దిపేట టౌన్: ట్రాఫిక్ అవగాహన ర్యాలీలో ఏసీపీ సుమన్‌కుమార్

సిద్దిపేట, జనవరి 18: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శనివారం రూరల్ మండలాలకు చెందిన యువకులతో ముస్తాబాద్ నుంచి బూర్గుపల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బూర్గుపల్లి వద్ద ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, జనవరి 18: వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎంవీఐ క్రిస్టోఫర్ సూచించారు. శనివారం గజ్వేల్‌లో వాహదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగవన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట టౌన్,జనవరి 18: రోడ్డు భద్రత అందరి బాధ్యత అని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు నిబంధనలపై విద్యార్థులతో కలిసి శనివారం పాత బస్టాండ్ సిద్దిపేట ప్రధాన చౌరస్తాలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్ల అడ్డా వద్ద డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లవద్దన్నారు. సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై గోపాల్‌రెడ్డి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు

మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ సూచించారు. స్థానిక వేములవాడ కమాన్ వద్ద వాహనదారులు,యువకులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై రాజేశం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రూరల్ సీఐ

గజ్వేల్: పువ్వు ఇచ్చి నిబంధనలు పాటించాలని కోరుతున్న ఎంవీఐ

అభివృద్ధి పనులు ప్రారంభం

చెంచల్‌చెర్వుపల్లిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం

దౌల్తాబాద్: బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న కొండా సురేఖ, ప్రభాకర్‌రెడ్డి

కోహెడ జనవరి 18: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘాన్ని శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అంతకు ముందు చెంచల్‌చెర్వుపల్లి నుంచి వేంకటేశ్వర్లపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కోహెడలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్‌ను ప్రారంభించి విద్యార్థులకు దుస్తులు పంపణీ చేశారు. న్యాక్ సంస్థ ద్వారా టైలరింగ్‌లో శిక్షణ పొందిన 38మంది మహిళలకు ధ్రువపత్రాలు, కుట్టు మిషన్లు అందజేశారు. శ్రీరాములపల్లిలో అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ, నారాయణపూర్‌లో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తంగల్లపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం, ఓపెన్‌జిమ్‌ను ప్రారంభించారు. కార్యక్రమాల్లో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఫ్యాక్స్ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బోయిని నిర్మలాజయరాజ్, వైస్‌చైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి కర్ర శ్రీహరి, నాయకులు మంద ధర్మయ్య, శెట్టి సుధాకర్, గొరిట్యాల లక్ష్మణ్, బస్వారాజు శంకర్,దొమ్మాట జగన్‌రెడ్డి, పాము శ్రీకాంత్, మంద పవన్, భీంరెడ్డి రాజిరెడ్డి, తడిసిన రవీందర్‌రావు, గొవిందు రమేశ్, బబ్బురు శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రాయపోల్, జనవరి 18: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. దౌల్తాబాద్‌లో మోడల్ పాఠశాల బాలికల వసతి గృహాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి శనివారం ఆమె ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. మోడల్ పాఠశాల విద్యార్థినుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరి, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట అర్డీవో సదానందం, దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి లింగస్వామి, తహసీల్దార్ చంద్రశేఖరావు, ఎంపీడీవో వెంకటక్ష్మి, మండల విద్యాధికారి కనుకరాజు, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా

ములుగు, జనవరి 18: పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికసాయం అందించి బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా అండగా నిలిచారు. శనివారం ములుగు మండలంలోని క్షీరసాగర్ గ్రామానికి చెందిన మహ్మద్ మొయిన్ కూతురు పెండ్లికి రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు జహంగీర్ ఉన్నారు.

ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

వర్గల్, జనవరి 18: 2025-26 విద్యా సంవత్సరం ఆరో తరగతి కోసం శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్ష సజావుగా ముగిసినట్లు వర్గల్ నవోదయ కేంద్రీయ విద్యాలయ సమితి ప్రిన్సిపాల్ దాస రాజేందర్ తెలిపారు. బాలబాలికలకు కలిపి మొత్తం 80 పరిమిత సీట్ల భర్తీ కోసం 6465 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. మెదక్ జిల్లాలో 8 పరీక్షా కేంద్రాల్లో 1083 మంది విద్యార్థులకు 506 మంది,సంగారెడ్డి జిల్లాలోని 12 పరీక్షాకేంద్రాల్లో 1613 మంది విద్యార్థులకు 1013 మంది, సిద్దిపేట జిల్లాలోని 10 పరీక్షా కేంద్రాల్లో 1665 మంది విద్యార్థులకు 585 మంది హాజరయ్యారన్నారు. మొత్తం 2106 మంది విద్యార్థులు వివిధ కారణాల రీత్యా గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

సీపీఎం మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కొమురవెల్లి, జనవరి 18: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుంచి 28 వరకు జరిగే సీపీఎం నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. శనివారం మండలంలోని ఐనాపూర్‌లో సీపీఎం నాలుగో మహాసభల వాల్‌పోస్టర్‌ను సీపీఎం శ్రేణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, వుల్లంపల్లి సాయిలు, కర్రోళ్ల రాకేశ్, రాజు, సున్నం యాదిగిరి, దయ్యాల అనిల్, ఆయా గ్రామాల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్, జనవరి 18: అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్ కోరారు. శనివారం పట్టణంలో కొనసాగుతున్న ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.నిరుద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యలపై ప్రశ్నించేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కనకయ్య, కిషన్, బాబు, పరమేశ్, సత్యం, బాల్‌రాజు పాల్గొన్నారు.

బ్యాక్టీరియా వ్యాప్తిపై విద్యార్థుల పరిశోధన